RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సింగరేణి నిలబడితేనే మణుగూరు బతుకుతుంది గని మూతపడనివ్వను

# కార్మికుల పక్షాన అచంచల పోరాట నాయకుడు పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ జనవరి/10 మణుగూరు పీకే ఓసి.టు (పీకే ఓసి. టు) సింగరేణి గనిలో నిర్వహించిన ఫిట్ మీటింగ్ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని, సింగరేణి మనుగడకు తానే అచంచల భరోసా అని మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మణుగూరు సింగరేణి గనులు మూతపడితే అది కేవలం గని సమస్య కాదు వేలాది కార్మిక కుటుంబాల జీవన ప్రశ్న అని గట్టిగా పేర్కొన్నారు. ఈ అంశాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లోనే సంబంధిత శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి గట్టిగా తీసుకెళ్లినట్లు తెలిపారు. సింగరేణి గనుల రక్షణ కోసం ప్రభుత్వ స్థాయిలో నిరంతర చర్చలు కొనసాగుతున్నాయని, కార్మికుల భవిష్యత్తు, ప్రాంత ఆర్థిక స్థిరత్వాన్ని దృష్టిలో పెట్టుకుని సానుకూల నిర్ణయాలు త్వరలోనే తీసుకోనున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సింగరేణిపై ఆధారపడి జీవిస్తున్న వెయ్యి మంది కాంట్రాక్ట్ కార్మికులు, 1500 మంది ఓబీ వర్కర్లు జీవనాధారం కోల్పోతే మణుగూరు ప్రాంతమంతా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే హెచ్చరించారు. అందుకే ముందుచూపుతో, దూరదృష్టితో సింగరేణి గని జీవితకాలాన్ని పొడిగించేందుకు అహర్నిశలు పోరాడుతానని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణే తన రాజకీయ ధర్మమని, కార్మికులకు ఎలాంటి అన్యాయం జరిగినా తానే గోడలా నిలుస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, ఐఎన్‌టీయూసీ కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి భుజం భుజం కలిపి పనిచేస్తాయని తెలిపారు.మీటింగ్ అనంతరం సింగరేణి క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి అల్పాహారం చేసి, వల



## రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది

అశ్వాపురం: ప్రజాతంతుక న్యూస్ జనవరి/10 మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబరాలు అంబరంటాయి.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో తోరణాలతో పల్లెటూరి వాతావరణానికి అనుగుణంగా అలంకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మలు అని మనలో ఐక్యతకు నాంది అని అన్నారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగ అని చిన్నారులు, మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైన పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి సంబరాలలో భాగమైనటువంటి భోగి పండ్లు భోగిమంటలు, గోదారంగనాధుల కళ్యాణము, పిండివంటలు మరియు రంగవల్లుల విశిష్టతను తెలిపారు. సంక్రాంతి పాటలపై విద్యార్థుల నృత్య ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థుల కేరింతలతో, ఆనందోత్సాహాలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది

# మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం డిగ్రీ ఇంటర్ హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు కంకర ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.



## మాస్టర్ మైండ్ స్కూల్లో క్యాలెండర్ ఆవిష్కరణ

– కరస్పాండెటెడ్ ఎం.డి నూర్ పాషా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్లో స్కూల్ పేరుమీద ముద్రించిన 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ అధ్యాపకుల సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. స్కూల్ కార్పొండెంట్ ఎం.డి నూర్ భాషా, తబుసం, సోహెల్, సౌభాగ్య,రేణుక,మహేశ్వరి,సానియా,విజయలక్ష్మి,మంజుల,రోషిని,మద్దిలేటి గౌడ్,నరసింహ,లక్ష్మన్న,లు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల సంబరాలు

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల వరలక్ష్మి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బాల వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను నేటి ఆధునిక సమాజంలో సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,మరియు విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.



## అధికారులకు సన్మానం చేసిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జనవరి 9 ప్రజా గొంతుక ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లామోట కొండూరు మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి మండల సర్పంచుల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ ని ఎంపీడీవో ని స్పెషల్ ఆఫీసర్ ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ నాయకులారా కబడ్ధార్.



బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య.ప్రజా గొంతుక చేర్యాల: తెలంగాణ తెచ్చిన వీరుడు, తెలంగాణ జాతిపితగా మేము పిలుచుకునే కెసిఆర్, మా పార్టీ అధ్యక్షులు యూత్ ఐకాన్ కేటీఆర్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకోము అని నాలుగు మండలాల యూత్ ఇంచార్జ్ శివగారి అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షుడి కట్ అవుట్ కు ఉరితీశారు. ఈ విషయంపై మా కెసిఆర్ ఒక్క పిలుపునిస్తే సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని తెలంగాణ బిడ్డలుగా తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. గురువారం జనగామలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ప్రదర్శించిన అత్యుత్సాహం, కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో అశోక్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయిందని, రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పక్కనబెట్టి ప్రతీ క్షణం కెసిఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని, ఇకనుండి ఆ మాటలను సాహించేది లేదు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి తిడితే మేము వంద మాటలు తిట్టడానికి సిద్ధమయ్యమని అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం10 జనవరి 2026







## మృతునికుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జనవరి 09:మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని బిక్య తండా గ్రామ పంచాయతీ తుక్యా తండాలో కోలా కిషన్ అనారోగ్యంతో మృతి చెందడం వల్ల వాళ్ల కుమారుడు ని పరమశించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, మరియు సీనియర్ నాయకుడు పబ్బ రమేష్ గుప్త.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సర్పంచ్ నేనావత్ విజయ్ నాయక్,ఉప సర్పంచ్ సుమన్, వివిధ గ్రామల సర్పంచులు మరియు గ్రామ కంటి అధ్యక్షుడు మోహన్, కిషన్,సురేష్,బిక్య, సురేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకి భూమిపూజ చేసిన కాకిఈశ్వర్ ముదిరాజ్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని కాకీశ్వర్ మాట్లాడుతూ.. నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలియజేస్తూ పేదవాడి కళ నెరవేరాలంటే.. అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ బేబీ మక్కాజి. గ్రామ పెద్దలు గదగుడి బిక్షపతి. గద గూటి శ్రీరాములు. గదగుటి మహేందర్. సోషల్ మీడియా వారియర్స్ నడికుడ రాకేష్. దిద్దల గణేష్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గదగూటి లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర పనులను పరిశీలించిన ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సిరెడ్డి, హుస్నాబాద్ ఏసిపి.

ప్రజా గొంతుక కొమురవెల్లి : సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లన్న జాతర ఏర్పాట్లను శుక్రవారం రోజు ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సిరెడ్డి, హుస్నాబాద్ ఏసిపి సదానందం, కొమరవెల్లి ఎస్ఐ మహేష్, ఆలయ అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గంగం నర్సిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగ తరువాత మల్లన్న జాతరకు భక్తుల రద్దీ ఎక్కువగా పెరిగే అవకాశం ఉండటం,జాతర సమయం దగ్గర పడుతుండటంతో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తర్వాత భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉండటం, రానున్న శివరాత్రి రోజు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి ముందస్తు చర్యల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ డైరెక్టర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## సంక్రాంతి సంబరాల త్రివేణి

ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు.విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి గొబ్బి పాటలు పాడారు.విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు.పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు. పిల్లల తల్లిదండ్రులలో, పురుషులకు గాలిపటాల తయారీలో మరియు మహిళలకు రంగవల్లుల పోటీ నిర్వహించి విజేతలుగా నిలిచిన తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం క్యాలెండర్ 2026 ఆవిష్కరణ చేసిన అదనపు కలెక్టర్ ఎన్ రవికుమార్



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఎన్ హెచ్ ఎం హనుమకొండ జిల్లా యూనియన్ క్యాలెండర్ 2026 ను ఆవిష్కరణ చేసిన హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవికుమార్ నేషనల్ హెల్త్ మిషన్ లో గత 26 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిలో రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా గత ప్రభుత్వాలు తీవ్ర అన్యాయాన్ని చేశారని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఈ సందర్భంగా అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయం లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడు తూ... ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఇవ్వవలసి ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాదిమంది కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నూకల అంజి యాదవ్ మాట్లాడుతూ...ఎన్ హెచ్ ఎం ఉద్యోగులుకు 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్,ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఈ సీ మెంబర్ కె గంగాధర్,వరంగల్ జిల్లా ఈసీ నెంబర్ ఏ విజయ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల అంకిత భావమే ఈ దేశ పురోగతి.




ప్రజా గొంతుక చేర్యాల : మండలంలోని వీరన్నపేట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా బంగారిగాల్ల కిరణ్ కుమార్ ఎన్నికైన అనంతరం, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను ఆత్మీయంగా కలిసారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి ఈ దేశానికి అన్ని రంగాలలో సేవ చేసే వ్యక్తులను తీర్చిదిద్దుతూన్నా వారి అంకితభావానికి ప్రేమతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన పెన్నులను ప్రతి ఉపాధ్యాయునికి అందజేస్తు ఉపాధ్యాయుల సేవలకు ఇది మా చిన్న గౌరవాభివందనం అని తెలిపారు. ఉపాధ్యాయుల అంకిత భావమే ఈ దేశ పురోగతి. విద్యే ఒక్కటే సామాన్యులను, గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందని, పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులతో సమన్వయంగా పనిచేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యెలికట్టే శైలజ శివశంకర్,వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కి రిప్రజెంటేషన్ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల ) మునుగోడు



నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ని కలిసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిశారు.మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య కి రిప్రెజెంటేషన్ ఇచ్చారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



## గండీడ్ ఏ వి ఆర్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గండీడ్ జనవరి 9 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండల కేంద్రంలో ఎవిఆర్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి హాలిడేస్ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గుల పోటీలో విజేతలను ఎంపిక చేసి. స్థానిక గ్రామ సర్పంచ్ రాగ్యరి భగవంత్ రెడ్డి ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య. చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో. వార్డ్ మెంబర్ నాగరాజు, బాబ్రీ, మరియు స్కూల్ యాజమాన్యం విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సంక్రాంతి సందడి

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల)చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు సంక్రాంతి పండుగ వేడుకలను శుక్రవారం రోజున నిర్వహించారు పాఠశాల ఆవరణమంతా చక్కటి రంగవల్లులతో తీర్చిదిద్దారు దీనిలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు, తదుపరి జరిగిన కార్యక్రమంలో భాగంగా బొమ్మల కొలువు, రకరకాల పిండి వంటల ప్రదర్శన ఏర్పాటుచేసి చిన్నారులకు భోగి పళ్ళు పోశారు. హరిదాసులు,మరియు గంగిరెద్దుల వాళ్ల వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఎరుకల సాని వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని అందరికీ ఎరుక చెబుతానని హడావిడి చేసింది.పాఠశాల ముందు మైదానంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి భోగి మంటలు వెలిగించారు. పాలకడవల్లో పాలను పొంగించారు. విద్యార్థులంతా భోగిమంటల చుట్టూ కోలాటాలాడుతూ ఆనందపరిచారు, తదుపరి రంగురంగుల గాలిపటాలతో అంబరమంతా నింపివేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు చక్కని నృత్యాలతో అందరను అలరించారు.కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మి గారు పూజా కార్యక్రమాలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రశస్తిని వివరించారు. అందరకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, దీనిలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు సంక్రాంతి శోభ ముందుగానే గ్రీన్ గ్రోవ్ పాఠశాలకు విచ్చేసిందా అన్నట్టుగా అనిపించిందని పాఠశాల యజమాన్యం అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మండలంలో ముందస్తుగా సంక్రాత్రి పండుగ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :సంక్రాంతి పండుగ వేడుకలు మండలంలో ముందస్తుగానే మొదలైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు కారణంగా పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రంగవల్లులకు బహుమతులు ప్రకటిస్తూ ప్రదప చూపిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల బంగారు భవిష్యత్తుకై సురక్షిత గ్రామాలు నిర్మిద్దాం- భరోసా ఎస్సై షాహినా



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ //అంతోటి రవి ప్రసాద్మానవ అక్రమ రవాణాగురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సురక్షిత గ్రామాలను నిర్మించడం సాధ్యమేనని భరోసా కేంద్రం ఎస్సై షాహినా పిలుపునిచ్చారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ భరోసా షీ టీంవారి ఆధ్వర్యంలో స్థానిక బోనకల్ లోని ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం ఏర్పాటుచేసినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం తో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారాపోలీసు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సహకారంతో అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుసురక్షిత గ్రామ కార్యక్రమంలో రక్షక్ నోడల్ టీచర్ గ్రామ మిత్ర మరియు కమ్యూనిటీ లీడర్ అనే నాలుగు పాత్రలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని వారి ద్వారా గ్రామంలో ఎవరూ కూడా అక్రమ రవాణాకు బాల్యవివాహాలకు బాలలపై లైంగిక హింసకు బాల కార్మికులుగా మారకుండా ఉండేందుకు నిరంతరం నిఘా వ్యవస్థల పని చేస్తారని తెలిపారు బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు . అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు మండల విద్యాశాఖ అధికారి పుల్లారావు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం ఎక్కడ ఉన్నాము అనేది ఆలోచించుకోవాలని చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని హితవు పలికారు. ప్రేమ ఆకర్షణ వ్యామోహం ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు నిరంతరం తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో మన లక్ష్యాలకు సహకరించే మంచి మిత్రులతో మాత్రమే మాట్లాడాలని ఎవరు ఎన్ని చెప్పినా పట్టించుకోకుండా గమ్యం వైపు అడుగులు వేయాలని తెలిపారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం , చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను మంచి స్పర్శ జడు స్పర్శ, సురక్షిత వలస తదితర అంశాలపై వివరంగా తెలియజేశారుఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , భరోసా కేంద్రం కృష్ణవేణి, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి శోభారాణి, ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై సహకరించాలి.



ప్రజా గొంతుక చేర్యాల : పట్టణం మరియు చేర్యాల, కొమురవెల్లి , మద్దూరు, దూల్మిట్ట మండలాలతో కూడిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేర్యాల ప్రాంత ప్రజలకు నిత్యం పాలనాపరంగా, వ్యాపార పరంగా, అభివృద్ధి పరంగా, చేర్యాల ప్రాంత ప్రజల సౌకర్యాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించాలని చేర్యాల ప్రాంత అభివృద్ధిని కోరుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఇక్కడి ప్రాంత ప్రజలు పార్టీలకతీతంగా జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం చేర్యాల ప్రాంతంపై దృష్టి సారించకపోవడం, రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమాలు రోజురోజుకు నీరుగారిపోవడంతో రెవెన్యూ డివిజన్ ప్రస్తావన ప్రజలలో రోజురోజుకీ ఆశలు సన్నగిల్లుతున్నాయని చుంచనకోట నూతన సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ అన్నారు. చేర్యాల ప్రాంత ప్రజలు ఎంత కొట్లాడిన ఎన్ని ఉద్యమాలు చేసిన రెవెన్యూ డివిజన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం చేర్యాల ప్రాంతంపై చిన్నచూపు కాకుండా పెద్ద మనసుతో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని శుక్రవారం రోజున చుంచనకోట గ్రామపంచాయతీ బాడీ సమావేశంలో చేర్యాల ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలనే ఎజెండాతో తీర్మానించి తీర్మాన పత్రాలను చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు కి అందించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ లుగా ఎన్నికైన గొర్రె శ్రీనివాస్, గుర్జకుంట గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు ని సన్మానించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, తుప్పర్తి రాజు, నంగి మైసయ్య, ఉప్పల రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిఎచ్ఎస్ లింగోజీగూడెం

## పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల) చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లోని లింగోజీగూడెం గ్రామంలోని జెడ్పిఎచ్ఎస్ లింగోజీగూడెం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంబరాలను అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొని పండుగకు మరింత శోభను చేకూర్చారు. విద్యార్థులకు రంగురంగుల ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు, హరిదాసు పాటలు, గంగిరెద్దు నృత్యాలు నృత్యాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. సంక్రాంతి ప్రాముఖ్యత, భారతీయ సంస్కృతి విలువలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “సంక్రాంతి వంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, ఐక్యత, సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయి, రంగవల్లుల పోటీలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపయోగపడతాయి “ అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్,.మాదవ రెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయ లక్ష్మి,రమేశ్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి,దేవేందర్ పాల్గొన్నారు.

# పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకిన వేళ.



ప్రజా గొంతుక చేర్యాల: ప్రెసెంటేషన్ పాఠశాలలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల, సమక్షంలో ఎంతో ఆనందోత్సాహాలతో సాగాయి.పాఠశాల ప్రాంగణం రంగురంగుల ముగ్గులు, పండుగ అలంకరణలతో పల్లె వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసి ఆకట్టుకున్నారు. సంక్రాంతి ప్రత్యేకతను చాటుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలు నిర్వహించారు.విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, జానపద పాటలు, కోలాటాలు ప్రేక్షకులను అలరించాయి. బాలురు రంగు రంగుల పతంగులు ఎగురవేశారు.సంక్రాంతి పండుగ ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విలువలను విద్యార్థులకుతెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమని ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ జ్యోతి గారు తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సంప్రదాయాలపై గౌరవం, ఐక్యత, ఆనందాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకిన వేళ ప్రెసెంటేషన్ పాఠశాల ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది

# చిల్వకోడూరు గంగేయ హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



జగిత్యాల జిల్లా జనవరి 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గంగేయ హైస్కూల్లో లో శు క్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో తోరణాలతో పల్లెటూరి వాతావరణానికి అనుగుణంగా అలంకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మల్లేశం మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మలు అని మనలో ఐక్యతకు నాంది అని అన్నారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగ అని చిన్నారులు, మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైన పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి సంబరాలలో హరిదాసు గంగిరెద్దుల విన్యాసాలు భోగి పండ్లు భోగిమంటలు, గోదారంగనాధుల కళ్యాణము, పిండివంటలు మరియు రంగవల్లుల విశిష్టతను రంగురంగుల ముగ్గులతో. సంక్రాంతి పాటలపై విద్యార్థుల నృత్య ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థులు టీచర్స్ కేరింతలతో, ఆనందోత్సాహాలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం జరుపుకున్నారు

# కొండగట్టు అగ్ని ప్రమాదబాధితులకు అండగా నిలిచిన మేడిపల్లి సత్యం



ప్రజా గొంతుక /మల్యాల /ఆగంతపు నరేష్ కుమార్ చొప్పదండి నియోజకవర్గంలోని కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 83 లక్షల 12 వేల రూపాయలు మరియు విద్యుత్ శాఖ నుండి 29 లక్షల రూపాయలు కలిపి 38 మంది బాధితులకు మొత్తంగా ఒక కోటి పన్నెండు లక్షల పన్నెండు వేల రూపాయలు (1,12,12,000/-) నష్టపరిహారం అందించడమే కాకుండా ఐదు మహిళా స్వశక్తి సంఘాలకు ఇరవై ఐదు లక్షల రూపాయలు (25,00000/-) వడ్డీలేని రుణాలను మంజూరు చేయించి నేడు ఎస్సీ&ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి చెక్కులను బాధితులకు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్ సర్పంచ్ దారం ఆది రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ మల్యాల మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి రామ్ లింగారెడ్డి మేక లక్ష్మణ్ మరియు కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొనడం జరిగింది



# వార్డు ప్రజలకు అందుబాటులో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల రోడ్డులో గల బాలికల హైస్కూల్లో వున్న పోలింగ్ బూత్, ఆరవ వార్డు ప్రజలకు దూరంగా ఉండడంతో వృద్ధులు మహిళలు వికలాంగులు, ముఖ్యంగా మైనారిటీలు ఎక్కువగా ఉండే ఆరవ వార్డు ప్రజలు అంత దూరం వెళ్లలేకపోతున్నారని ఆరో వార్డులో అందుబాటులో ఉండే ఉర్దూ మీడియం స్కూల్లో లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ పిప్పోజి మహేందర్ బాబు ఇల్లెందుల నాగేందర్, గంగాధర్, భూస ప్రసాద్, చందా సురేష్, చిలువేరి వెంకటరమణ, అయిత నరేందర్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం10
జనవరి 2026



## జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద కిష్టాపురం పాఠశాలను సందర్శించిన శ్రీ గంగావత్ వెంకన్న గారు(శంషాబాద్ అంతర్జాతీయవిమానాశ్రయంఅసిస్టెంట్‌జనరల్‌మేనేజర్

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 9 నిన్న పెద్దకిష్టాపురం పాఠశాలను సందర్శించి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వితరణగా అందించారు...అదేవిధంగా కబడ్డీ ఆటలో మంచిగా రాణిస్తున్న పెద్ద కిష్టాపురం పాఠశాల పిల్లలకు జెర్సీలను కూడా అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి గల ఆసక్తులను తెలుసుకుంటూ కెరియర్ గైడెన్స్ ఇస్తూ మోటివేషన్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ గారు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



## వాలీబాల్ క్రీడలకు 10 వేలు విరాళం

గ్రామ సర్పంచి గందె ప్రవీణ్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పేలా యువతకు వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులు ఘనంగా ఈ క్రీడా పోటీలో నిర్వహిస్తున్నారు.ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గందే ప్రవీణ్ కుమార్ ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా మార్మోగుతుందని తెలిపారు.ఈ వాలీబాల్ క్రీడా ఉత్సవాలకు బహుమతిగా పదివేల రూపాయలను తన వంతు సహాయంగా విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గందె ప్రసన్నకుమార్,డ్యాగ శ్రీశైలం, దోరెపల్లి శ్రీనివాస్,వాలీబాల్ అసోసియేషన్ టీం గజ్జి ప్రేమ్ కుమార్,మోత్కూరి శ్రీనివాస్,వడ్ల వెంకన్న,శంకర్,గజ్జి భాస్కర్, రాంరెడ్డి,శ్రీరామ్,గజ్జి మహేష్, రమేష్,ధర్మరాజు,శ్రీనివాస్ ఉన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: జనవరి:09 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు గా సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో భోగి మంటలు వేసారు మరియు విద్యార్థిని విద్యార్థులు చక్కటి రంగుల రంగుల ముగ్గులు వేసి అలరించారు మరియు ఆట పాటలతో నృత్యాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మా రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఘనంగా నోముల నర్సింహాయ్య జయంతి వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు నాగార్జున సాగర్ నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే నోముల నర్సింహాయ్య జయంతి వేడుకలు బి ఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రాష్ట్ర నాయకులు సారంకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ వజ్జా ధనుంజయ్య తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలుగు శంకర్ యాదవ సంఘం జిల్లా పురుషోత్తం మండల బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ శివర్ల శ్రీను జానపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీవ దేహాలు అనుకున్నట్లు రేపు, శనివారం, ఉదయం 10, గంటలకు గార్ల మండలానికి రాక




గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 9ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన గార్ల మండల కేంద్రం, ముల్కనూరు గ్రామ నివాసులుకడియాల కోటేశ్వరరావు కుమార్తె, భావన గార్ల గ్రామానికి చెందిన పుల్లఖండం నాగేశ్వరరావు, కుమార్తె మేఘనవారి పార్థివ దేహాలను10-01-2026 (శనివారం) ఉదయం 10:00 గంటలకు గతంలో అనుకున్నట్లుగా, గార్ల, ముల్కనూరు, స్వగ్రామాలకు తీసుకురావడం లిజరుగుతుందని, అనంతరం ఇరువురి పార్థీవ దేహాలు ముల్కనూరు గ్రామంలో ఒకే చోట రెండు పార్థివ దేహాలు అంత్యక్రియలు జరుగుతాయని, కుటుంబీకులు, బంధువులు, స్నేహితుల ద్వారా తెలిపారు.



## నిర్మల హైస్కూల్‌లో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు:

గార్ల, బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 9 మండల కేంద్రంలోని నిర్మల హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ మెర్సీ, ప్రిన్సిపాల్ జిన్సీ గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను శు క్రవారం నిర్వహించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటిచెబుతూ విద్యార్థినులు పాఠశాల మైదానంలో వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి గార్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి హత్తి రామ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు వేసిన ముగ్గులను ఆమె తిలకించి, వారి సృజనాత్మకతను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి తరం విద్యార్థులు చదువుతో పాటు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని, ఇలాంటి పోటీలు వారిలో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యాన్ని వెలికితీస్తాయని పేర్కొన్నారు.అనంతరం, ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. పండుగ వాతావరణంతో పాఠశాల ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ స్మిత కోచ్ తెరిసా ఆన్సలిన్ లీసీ నాగమల సరిత రమణ కరుణ శిరోమణి వాణి స్వప్న సిజి కళ్యాణి మరియా సినీ ప్రనూతి నజియా సౌందర్య నందిని విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికై

గ్రామంలో విస్తృతంగా పర్యటించిన సర్పంచ్ మత్రి సంధ్య ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన వైకుంఠధామం డంపింగ్ షెడ్డు లలో అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/10 మండల కేంద్రంలో గల మొండికుంట.సమస్యల పరిశీలన త్వరలోనే అన్ని వసతులు ప్రజలకు కల్పిస్తాం.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు ఎన్నికలప్పుడు తానిచ్చిన హామీలకై గ్రామపంచాయతీలో సర్పంచ్ మత్రి సంధ్య విస్తృతంగా పర్యటించారు. ముందుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలుపై రైతుల సమస్యలపై అధికారులతో చర్చించి మాట్లాడారు. రైతులను ఎట్టి పరిస్థితులలోనూ ఇబ్బంది పెట్టకూడదని, అవసరమైతే గ్రామ పంచాయతీ నుండి కూడా సహకార సంఘానికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసే నర్సరీ స్థలాన్ని, డంపింగ్ షెడ్ లోని తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని, వైకుంఠధామం లో నెలకొన్న పలు సమస్యలని కార్యదర్శి తో కలిసి పరిశీలించారు. త్వరలోనే వైకుంఠధామంలోని దహన కార్యక్రమం వద్ద ఉన్న దిమ్మల చుట్టూ గ్రావెల్ పోయించాలని, అలాగే వసతి రూమ్ లో ఉన్నటువంటి ట్యాప్ లు బయట ఉన్న టాప్లు మొత్తం విరిగిపోవడంతో వాటిని కొత్తగా వేపించాలని, గతంలో ఏర్పడిన వాటర్ ట్యాంక్ ను అందుబాటులోకి తేవాలని కార్యదర్శి సూచించారు. అనంతరం మొండికుంట ప్రధాన రహదారి వెంబటి షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాకు తక్షణమే పైపులైను వేపించాలని, గ్రామపంచాయతీ మోటార్ల దగ్గర నుండి కెవిఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రధాన రహదారికి రెండువైపులా ఉన్న ఇళ్లకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో వారికి కూడా గేట్ వాల్ పెట్టి, లేదా మినీ వాటర్ ట్యాంక్ ఒకటి ఏర్పాటు చేసి మిషన్ భగీరథ మంచినీరు అందించాలని, తుమ్మలచెరువు ప్రధాన రహదారి ఎమ్మటి కూడా పైప్ లైన్ వేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ కిషోర్ ని కోరారు. ఈ కార్యల

## రొయ్యూరు పెట్రోల్ బంక్ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి మరికొంతమందికి తీవ్ర గాయాలు



వెంకటాపురం జనవరి 9 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం జాతీయ రహదారి-163పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏటూరునాగారం మండలం రొయ్యూరు సమీపంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వాజేడు గ్రామానికి చెందిన కాకర్లపూడి వీరభద్ర రాజు (49) తన కారు టీఎస్ 25 ఎఫ్ 2799లో కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తుండగా, ఎదురుగా వచ్చిన ఏపీ 12 ఏల్ 2715 నంబర్ రికవరీ వాహనం ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. అతివేగం, అజాగ్రత్త కారణంగా ప్రమాదం జరిగిందని ఎస్ఐ రాజ్కుమార్ వెల్లడించారు. ప్రమాదంలో వీరభద్ర రాజు తీవ్ర గాయాలతో మృతి చెందగా, గాయపడిన ఇతరులను 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకరించగలరు....

యం ధనరాజ్ కుమార్ ఏఈ, విద్యుత్ శాఖ, హాలియా నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్:జనవరి:09



తేదీ:10/01/2026 శనివారం నాడు హాలియా యం పి డి ఓ ఆఫీసు దగ్గర 100 కే వి ఏ డి టి ఆర్ షిఫ్టింగ్ కొరకు 33/11 కే వి హాలియా సబ్ స్టేషన్ నందు 11 కే వి హాలీయా టౌన్-1, 11 కే వి లిఫ్ట్ మరియు 11 కే వి కొత్తపల్లి ఫీడర్లో ఉన్న అన్ని ప్రాంతాలకు హాలియా, అనుముల మరియు కొత్తపల్లి గ్రామాల వారికి ఉదయం 10:30గంటల నుండి సాయంత్రం 04:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున గృహ ,వాణిజ్య మరియు పరిశ్రమల వినియోగదారులు, విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు విద్యుత్ అంతరాయానికి సహకరించగలరని కోరుచున్నాను.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతులు సహజ వ్యవసాయంపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి






నియోజకవర్గంలో మంత్రుల పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు జీవితాల్లో వెలుగులు నింపుతుంది ప్రజా గొంతుక జనవరి 9 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి అశ్వారావుపేట నియోజకవర్గ లో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో రైతులకు ఉపయోగపడే అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర నీటిపారుదల సిఏడి ఆహార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సిసి రోడ్ల నిర్మాణానికి బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం జాతీయ సహజ వ్యవసాయ మిషన్‌ను అధికారికంగా ప్రారంభించారు.భూసార పరీక్షలు మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి సహజ వ్యవసాయంపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు వివరించారు.వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకునే విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సూచనలను నేరుగా విని రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై స్పష్టత కల్పిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం రైతు మేళ నిర్వహించారు.రైతుసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని మంత్రులు ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.అనంతరం దమ్మపేట మండలం గడుగులపల్లి గ్రామంలో ఉన్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల వద్ద ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో మంత్రులు తుమ్మల మరియు ఉత్తమ్ జిల్లా కలెక్టర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పనుల ప్రస్తుత స్థితి పంపులను పనితీరు కాలువల నిర్మాణం రైతులకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరించారు.ఈ ప్రాంత రైతులకు సాగునీరు త్వరగా అందించేందుకు పనులను మరింత వేగవంతం చేయాలని ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐటిడిఏ పిఓ బి రాహుల్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఆయా శాఖల అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లూర్దు మాత హైస్కూల్ నారాయణపురం నందుఅల్పాహారం వితరణ.

ప్రజాగొంతుక న్యూస్//సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు తేదీ 09-01-2026 శుక్రవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ గారి జన్మదినోత్సవం సందర్భంగా అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ప్రతిరోజు అన్నదానం చేస్తున్నాం ఆ సందర్భంగా ఈరోజు నారాయణపురం లూర్దు మాత హైస్కూల్ నందు విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) వితరణ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు డిస్టిక్ జాయింట్ సెక్రెటరీదారా శ్రీనివాసరావు , డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు , మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ఈ వారం రోజులు ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ నిర్ణయించి. 7వ రోజు లూర్దు మాత హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం వితరణ . డిసి వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి స్పాన్సర్ చేసినారు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. పిల్లలందరూ చక్కగా కష్టపడి చదువుకొని పై స్థాయికి వెళ్ళాలని కోరారు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్ మాజీ సెక్రటరీ కిటికీ వెంకటేశ్వరరావు,తోట మురళి, హెచ్ఎం గారు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ గత మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాలోని విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ రూపొందించిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధన కాల విభాగంలో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా అభయ్ రాజ్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ని జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మండల విద్యాధికారి రాఘవులు పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, గ్రామ సర్పంచి గుమ్మడి సంతోష్, ఉపసర్పంచ్ కొడిమ్యాల శేఖర్, ప్రధాన ఉపాధ్యాయురాలు దేవలక్ష్మి తదితరులు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రాసన్న

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలంకొయ్యలగూడెం అంగన్వాడి కేంద్రం ఒకటి లో అన్నప్రాసన ఈవెంట్ లో సర్పంచ్ కరిమకొండ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో సూపర్వైజర్ సమక్షంలో కరిమికొండ రూపిక పాండరీ వర్షిత కూతురికి చేయడం జరిగిందని ,ఆరు నెలలు నిండిన పిల్ల లకు అన్నప్రాసన చేయడం జరిగింది. ఆరు నెలల్లో వరకు తల్లిపాలు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ హారము అనుబంధ హారముతో పాలు వరకు కొనసాగియ్యాలి. తరువాత ఇంటి వద్ద ఇంటిలో ఉండే ఆహారము క్వాలిటీ గా పెట్టాలని చెప్పడం జరిగింది ఇందులో సర్పంచ్ కరిమికొండ స్వప్న అశోక్ సూపర్వైజర్ శ్రీదేవి అంగన్వాడీ టీచర్ సులోచన ఆయా రాజేశ్వరి గుర్రం రమ్య జెల్ల శ్రీలక్ష్మి జెల్లా స్వరూప జెల్ల లావణ్య వర్షిత మేన శిరీష కీర్తన అశ్విని నవనీత దుర్గాభవాని సత్తమ్మ లాస్య రమ్య తదితరులు పాల్గొన్నారు






## దశదినకర్మలో పాల్గొన్న నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:09

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నహోలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల కృష్ణ యొక్క మాతృమూర్తి అయిన పొదిల జానకమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ మరియు తదితరులు పాల్గొన్నారు




## జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి."డిటిఎఫ్జిల్లాఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి09::మద్దూరు(దూల్మిట్ట) ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టం అమలుకన్న ముందు నియామకమైన వారికి టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, దానికి తగిన విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మద్దూరు మండలంలోనీ రేబర్తి ఉన్నత పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను టి.పి.టి.ఎఫ్ బాధ్యులు చంద్ర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా జెయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏ.ఐ.జె.ఏ.సి.టి.ఓ) పిలుపుమేరకు శుక్రవారం బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసి పి.ఎస్ ను రద్దు చేసి ఓ.పి.ఎస్ ను పునరుద్ధరించాలని, ఎం.ఎల్.సి ఎన్నికల్లో ఎస్.జి.టి లకు ఓటు హక్కు కల్పించాలని జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం మరియు మిసివేతను ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ మరియు ప్రమోషన్ పొందాలన్న వారు తప్పకుండా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణులు కావాలని నిబంధన వల్ల ఉపాధ్యాయులు ఆందోళనలకు గురవుతున్నారని తెలిపారు. టెట్ సిలబస్ కూడా అశాస్త్రీయంగా ఉందని, కావున ప్రభుత్వాలు వెంటనే సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులందరిని ఎలాంటి ఆందోళనలకు గురి చేయకుండా టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా మరియు మండల బాధ్యులు బి నరసింహులు, జె మల్లేశం, ఎండి రఫత్ , రవి, శిరీష సంపత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి ప్రశాంత్, కవిత తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి రన్నింగ్ క్రీడా విజేత కుంజా దినేష్ కార్తీక్



ప్రజా గొంతుకి జనవరి 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలం లోని రాచన్నగూడెం గ్రామపంచాయతీ రాచన్నపేట గ్రామానికి చెందిన కుంజా దినేష్ కార్తీక్ రాష్ట్రస్థాయి జరిగిన గిరిజన క్రీడా మహోత్సవంలో ఐటీడీఏ ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ లొ అద్భుత విజయం సాధించారు.పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న కుంజ దినేష్ కార్తీక్ 400 మీటర్ల రన్నింగ్ లో మొదటి స్థానం దక్కించుకున్నారు.ఈనెల 7 నుంచి 9 వ తేదీ వరకు ములుగు జిల్లా ఏటూరునాగారం లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి గిరిజన క్రీడామహోత్సవం లో ఆయన పాల్గొని క్రీడా ప్రతిభను కనబరిచారు.అసాధారణమైన క్రమశిక్షణ చేసి శ్రమపడి విజయవంతమయ్యారు.ఈ విజయం గ్రామంలోని మారుమూల ఆదివాసి గిరిజన యువతకు స్పూర్తిగా దాయకంగా మారిందని.స్థానికులు ఈ విజయాన్ని ఆనందిస్తూ దినేష్ కార్తీక్ ను అభినందించారు.గ్రామపంచాయతీ ప్రజలుయువతి యువకులు,స్కూల్ ఉపాధ్యాయ బృందం ఆయన క్రీడా ప్రతిభను మెచ్చుకొని భవిష్యత్తులో ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనే విజయం పొందాలని అభినందించారు.



## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



పేరు మాదిరే ప్రజాపక్షంగా నిలుస్తున్న ప్రజాపక్షం- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ జనవరి 9 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రజా సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ ప్రజాపక్షం పత్రిక విశ్వసనీయతను చాటుకుంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. వలిగొండ మండల కేంద్రంలో ప్రజాపక్షం రిపోర్టర్ బొడిగె సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర కీలకమని సామాజిక బాధ్యతతో వార్తలను అందించడంతోపాటు ప్రతి అక్షరం ప్రజల కోసం ప్రజాపక్షం ముందుండటం అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాపక్షం పత్రిక కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సామాజిక స్పృహ పెంపొందించే వార్తలు ప్రజాప్రయోజన అంశాలతో ప్రజాపక్షం ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా ప్రతిబింబిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న ప్రజాపక్షం వలిగొండ రిపోర్టర్ బొడిగె సుదర్శన్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ప్రజాపక్షం పత్రిక నిరంతరం పేదల పక్షాన పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి,మాజీ ఎంపీపీ నూతి రమేష్, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు గరిసె రవి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కంకల కిష్టయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య,పలుసం సతీష్ గౌడ్, బొల్ల శ్రీనివాస్, కొండూరు సాయి గౌడ్, చెరుకు శివయ్య, మరగోని శ్రీనివాస్ , గుండు దానయ్య, చిలుగురి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం10 జనవరి 2026



## మాజీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్‌కు ఘన సన్మానం

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 9కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్లమూడి దుర్గాప్రసాద్‌ను శాలువాతో సత్కరించిన పాలకవర్గం ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి,గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హాజరు.మర్రిగూడెం పంచాయతీ సర్పంచ్ రాంసింగ్, ఉప సర్పంచ్ జీల్లి,వార్డు సభ్యులు భూక్య. అశోక్, మాళోత్ లాల్ సింగ్, జర్పుల పృథ్వి, రవి,పాపాబాయి తదితరుల హాజరు.గ్రామాభివృద్ధికి వడ్లమూడి దుర్గాప్రసాద్ చేసిన సేవలకు ప్రశంసలు గెలిచిన సందర్భంగా పాలకవర్గం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామాభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వడ్లమూడి దుర్గాప్రసాద్ హామీ.

## డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ విభాగం హైదరాబాద్ ఎంజీయు నల్గొండ మధ్య అవగాహనఒప్పందం

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 09)సూర్యాపేట:డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ విభాగం హైదరాబాద్ ఎంజీయు నల్గొండ మధ్య అవగాహన ఒప్పందం శుక్రవారం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై తెలంగాణ హెరిటేజ్ విభాగం తరపున డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి , మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాల రవి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీడీ డా. పి. నాగరాజు, ఏడీ మల్లు నాయక్, సూపరింటెండెంట్ రాజు, అధ్యాపకులు డా. పనస రామకృష్ణ, డా. మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా హిస్టరీ అండ్ టూరిజం విద్యార్థులకు, హెరిటేజ్ పరిశోధనలు, విద్యా కార్యక్రమాలు, సెమినార్లు, టూరిస్ట్ గైడ్ ట్రైనింగ్ లు , శిక్షణా శిబిరాలు, అకడమిక్ సహకారం చారిత్రక స్థలాల పరిశోధన పురావస్తు త్రవ్వకాలు మరింత బలోపేతం కానున్నాయని డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులు పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





## ది మాస్టర్ మైండ్స్ హైస్కూల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి మరియుకలెక్టర్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:09 నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డులోని ది మాస్టర్ మైండ్స్ హైస్కూల్ క్యాలెండర్ ను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ తో కలిసి ఆవిష్కరించారు. విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన మెరుగైన విద్యాబోధన అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ చైర్మెన్ గుండెబోయిన జానయ్య యాదవ్, ప్రముఖ విద్యావేత్త గుండెబోయిన లింగయ్య యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్ స్టేట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కొలనుపాక రవి కుమార్, ట్రస్మా నాయకులు బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో ముదిరాజ్ లకు సీట్లు కేటాయించాలి

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్ ) చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికలలో తంగడుపల్లి కి చెందిన ఐదవ వార్డు కౌన్సిలర్ సిటును ముదిరాజ్ కేటాయించాలని మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల రాజు ముదిరాజ్ కోరారు వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ముదిరాజులకు అధిక సీట్లు కేటాయించాలని ముదిరాజులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను రాజు కోరారు.





## దేవరకొండ ను జిల్లాగా ప్రకటించాలి ఆంగోతు మోహన్

ప్రజా గొంతుక జనవరి 9 డివిజన్ రిపోర్టర్ సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఆంగోతు మోహన్ అన్నారు. శుక్రవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కలిసి ఆయన ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని మీరు అసెంబ్లీలో ప్రస్తావించాలని లేఖలో సూచించారు. దేవరకొండ నియోజకవర్గం లో అత్యధికంగా గిరిజన సమాజం ఉందన్నారు. విద్య ఉద్యోగాలు ఉపాధి పరంగా త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే దేవరకొండ జిల్లాగా మారడమే ఏకైక లక్ష్యం అన్నారు.విద్యా, వైద్యం,రహదారులు, ఉపాధి,గిరిజన సంక్షేమ పథకాల అమలులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రత్యేక జిల్లాగా మారిస్తే గిరిజన పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా సూచించారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రత్యేక చొరవ చూపి దేవరకొండ నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లా ప్రకటించే వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. దేవరకొండ నియోజకవర్గం దేవరకొండ జిల్లాగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడితే ఆ ఘనత బాలునాయక్ దక్కుతుందని తెలిపారు. ఇప్పటికైనా దేవరకొండ నియోజకవర్గం గిరిజనులు దేవరకొండ జిల్లా ఏర్పాటు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆంగోతు మోహన్ నాయక్ కోరారు

## రేబర్తి లో గ్రామసభ :: పలు అంశాల పై చర్చ.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి09::మద్దూరు(దూల్మిట్ట) మద్దూరు మండలంలో రేబర్తి గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన ఉప సర్పంచ్, గ్రామ పంచాయితీ సిబ్బంది, వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ పలు అంశాల పై చర్చించడం జరిగింది. అట్టి అంశాల వివరాలలోకి వెళ్తే, గ్రామ పంచాయతీ యందు ఉన్న ఆదాయ వ్యయాలు గురించి చదివి వినిపించడం జరిగింది. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనుల గురించి అవగాహనా మరియు పనుల యొక్క ఎంపిక గూర్చి, పారిశుధ్యం గురించి చర్చించడం జరిగింది. త్రాగు నీటి గురించి, ఆరోగ్య శాఖ పై, వ్యవసాయం పై,, అంగన్వాడీ కేంద్రము పై, విధి దీపాల కొనుగోలు పై, నర్సరీ పెంచుట గురించి, విద్యుత్ పై సమీక్షా చేసి చర్చించారు, గ్రామము యందు గ్రావెల్ పోయుటకు గూర్చి ప్రైమరీ స్కూల్ బీడీ కాలనీ యందు ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకం యందు కాంపౌండ్ గోడ నిర్మించుటకు తీర్మానము గురించి ఇట్టి గ్రామసభ యందు సర్పంచ్ ఆదేశానుసారముతో గ్రామము యందు వివిధ రకాల పనుల పై చర్చించి తీర్మానించి ఆమోదించడం జరిగింది. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ బియ్య రమేష్, వార్డ్ సభ్యులు వడ్యానమ్ మహేష్, కడవేరుగు మహేశ్వరి, ఈరి లింగయ్య, శివరాత్రి సుమలత, అంకం సోమశేఖర్, ఎర్ర బచ్చల శ్రీకాంత్, జాజాల స్రవంతి, జి, రుకుబాయి, వివిధ శాఖల అధికారులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు చంద్రబాను, ప్రైమరీ స్కూల్ మేడం ఫర్జానా, ఏపీఓ, మంజుల, టి.ఏ వెంకటమ్మ, ఎఫ్.ఏ ఐలయ్య, ఏ.ఈ.ఓ కల్పన, జి.పి.ఓ రాజేందర్, అంగన్వాడీ టీచర్ నిర్మల, అనురాధ, ఏ.ఎన్.ఎం మల్లీశ్వరి, ఆశ కార్యకర్తలు యశోద, కవిత, కనక లక్ష్మి, ఐకేపీ సి.ఏ జయమ్మ, సభిత, సరస్వతి పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## గంజాయితో పట్టుబడిన యువకుడు ధర్మపురి పోలీస్ స్టేషన్లోకేసునమోదు

జగిత్యాల జిల్లా జనవరి 9 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లో యువకుడు గంజాయితో వెళుతున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు ధర్మపురి శివారులో గల కమలాపూర్ రోడ్డులో తనిఖీలు నిర్వహించి అటుగా వెళుతున్న యువకుడిని అందుబాటులోకి తీసుకొని తనిఖీ చేయగా అతడి వద్ద 129 గ్రాముల గంజాయి దొరికినది. అతడి వివరాలు తెలుసుకోగా అతడు ధర్మారం మండలానికి చెందిన కూతాడి దుర్గాప్రసాద్ అని తెలిపినాడు. అతడిని విచారించగా అతడు మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకున్నానని తెలుపగా ధర్మపురి పోలీసు వారు సదరు కంద్రకొండ వెంకటేష్ అన్న యువకుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తను మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తానని తెలిపినాడు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వారిపై ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

## మంచికి మారుపేరు ఎందరికో

ఆదర్శంగా నిలిచిన నిన్ను కోల్పోవడం చాలా బాధాకరంగుగులోతు నరేందర్ నాయక్ప్రజా గొంతుక రిపోర్టర్ జి రమేష్ నాయక్ చిల్వార్జనవరి 09కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాకు చెందిన జై సేవాలాల్ యూత్ ఉపాధ్యక్షులు గుగులోతు రాజు నాయక్ %చందు గత వారం అక్కన్నపేట మండలం నుంచి టూ వీలర్ పై ఇంటికి తిరిగి వస్తుండగా అనుకోకుండా బోత్తలపర్రె గ్రామ శివారు రైస్ మిల్లు దగ్గర రాత్రి సమయం 7 గంటలకు బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో కడుపులో బలంగా దెబ్బలు తగిలితే ఎమర్జెన్సీగా కరీంనగర్ లోని నంగునూరు ప్రతిమ హాస్పిటల్ కి తరలించారు డాక్టర్లు సర్జరీ చేసిన క్రిటికల్ పరిస్థితిలో వెంటిలేటర్ పై గత మూడు రోజులు చికిత్స పొంది ఈరోజు తుది శ్వాస విడిచారు ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న స్నేహితులు బంధువులు పెద్దలు మరియు గ్రామ చిన్న పెద్ద అందరూ మాట్లాడుతూ మంచికి మారుపేరు రాజు నాయక్ ఎందరికో ఆదర్శం గ్రామంలో ఏ కార్యక్రమం ఉన్న ముందుండి నడిపించే నాయకుడిని కోలిపోయామని చిన్న వయసులో ఆ భగవంతుడి దగ్గరికి వెళ్లిపోవడం చాలా బాధాకరమని తెలిపారు అలాగే చిన్నతనంలో తన ఇద్దరు కుమారలని చిన్న వయసులో వదిలి పెట్టి వెళ్లిపోవడం చాలా బాధాకరం అని గ్రామ పరిధిలోని నాయకులు గ్రామ అధ్యక్షులు కన్నింటి పర్వతమయ్యారు అలాగే ఇంటి పెద్దదిక్కును కోల్పోవడం తట్టుకోలేని బాధకరమని తెలిపారుఇట్లు శోకసముద్రంలో కుటుంబ సభ్యులు మరియు గ్రామ స్నేహితులు







## శివనగర్ దళితుల స్మశాన వాటిక స్థలం కబ్జా దారుడి పై వరంగల్ జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

-----దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి:-సంఘీ ఏలేందర్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఖిలా వరంగల్ మండలం శివనగర్ స్మశాన వాటిక దళితులకు సంబంధించిన కబ్జాకు గురైన స్థలం వద్ద దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఏలేందర్ మాట్లాడుతూ...కబ్జాకు కాదేది అనర్హం అనే విధంగా కబ్జాదారులు శివనగర్ దళితులకు చెందిన స్మశాన వాటిక స్థలం మరియు బతుకమ్మ ఆట స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు కావున వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాన్ని పడగొట్టలని వరంగల్ జిల్లా కలెక్టర్ కబ్జాదారుడి చెర నుండి స్థలాన్ని కాపాడి అతడిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారం భం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల)చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం 8వ వార్డు లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో (15) పదిహేను లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాం రెడ్డి ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు,స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, మండల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ వార్డ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్, లందగిరి యాదయ్య, గ్రామ పెద్దలు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు,



# రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి కటౌట్లకు ఉరి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బారాస నాయకులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.గురువారం యూత్ కాంగ్రెస్ నేతలు మాజీ మంత్రి కేటీఆర్ కటౌట్ ను ఉరితీయడాన్ని ఖండిస్తూ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి కటౌట్లను శుక్రవారం ఆర్టీసీ చౌరస్తాలో బారాస నాయకులు ఉరి తీసి,బాత్రూమ్ క్లీనర్ హార్పిక్ తో కడిగి మరీనిరసన చేపట్టారు.సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూనినాదాలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమయిందని,రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పక్కనబెట్టి ప్రతీ క్షణం కెసిఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని,ఇక నుండి ఆ మాటలను సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి తిడితే మేము వంద మాటలు తిట్టడానికి సిద్ధం అన్నారు.ఈ కార్యక్రమంలో బారాస టౌన్ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్,బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు ఎండి.అన్వర్,తిప్పారపు విజయ్ ,ఎండీ జానీ,నల్ల వినోద్,నోముల శ్రవణ్ , చెన్నూరి వంశీ,కన్నారపు వంశీ,కర్రె అరుణ్,ఇరుగు సిద్ధులు,ప్రశాంత్ ,ఎండి. రిజ్వాన్,నర్ర నవీన్, కన్నెబోయిన నరేష్,ప్రసాద్ , ఎండి యాకుబ్,హంజాద్, యాకూబ్,దండు ఉపేందర్, ఈశ్వర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐయినవోలుజాతర ఏర్పాటు పక్కాగా ఉండాలని కలెక్టర్‌సందర్శన

ప్రచా గొంతుక ఐయినవోలుఈ నెల 13 నుంచి ఐయినవోలు స్వామి జాతర విజయవంతం చేయాలని కలెక్టర్ స్నేహ శబరిషి అధికారులను ఆదేశించారు శుక్రవారం ఆలయ ఏర్పాటును పరిశీలించి ఆమె భక్తులకు మంచినీరు పారిశుద్ధం క్యూలైన్ వద్ద ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు అన్ని శాఖలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచించారు అంతకుముందు కలెక్టర్ స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దీనిలో ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగినది



# తానం రవీందర్ ఆశయాలు సాధించాలి

ప్రజా గొంతుక జనవరి 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండల సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి అమరజీవి తానం రవీందర్ ఆశయాలు సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన రవీందర్ గారి 5 వ వర్ధంతి సందర్భంగా స్మారక స్తూపం వద్ద వర్ధంతి సభలో మాట్లాడుతూ కామ్రేడ్ రవీందర్ మండలం లో ఉన్న పీడిత ప్రజల తరుపున వారిసమస్యలు పరిస్కారం కోసం అనేక ప్రజాఉద్యమాలు నిర్వహించారని ముఖ్యంగా ఆనాటి ప్రభుత్వం పోడు సాగుదారులపై కక్ష్య పురితంగా వ్యవహారిస్తూ భూములు గుంజుకోవాలని చూసిన సమయాన వారితరుపున అండగా ఉండి పేదల భూములను కాపాడినారని,ఈ సందర్భంగా పలుమార్లు నెలల తరబడి జైలు జీవితం గడిపారని అన్నారు ఇదే కాక అనేక సందర్భాలలో పేదలకు కష్టం వస్తే నేనున్నానని అండగా ఉండేవారని అన్నారు.రవీందర్ లేకపోవడం ప్రజాఉద్యమాలకు తీరనిలోటు అని పీడిత ప్రజల సమస్యలు పరిస్కారం కోసం పోరాటాలు నిర్వహించడమే రవీందర్ గారికి ఇచ్చే ఘణమైన నివాళి అని న్నారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు గౌరి నాగేశ్వరావు,నిమ్మల మధు,కుంజా రామూర్తి,సారయ్య,శ్రీరాముల, కమలాపురం సర్పంచ్ వగ్గెల రాధ,వంశీ,గణప సాయిరాం,వెంకటమ్మ మరియు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

# పర్మిట్ రూమా.. శునకానికి బాత్ రూమా..!

ప్రజా గొంతుక (జనవరి 9 ) కాల్వ శ్రీరాంపూర్ : బహిరంగంగా ఉన్న పర్మిట్ రూమ్ ను బాత్ రూమ్ గా ఈ శునకం వాడుకున్నట్లుగా ఉంది కదా.. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఓ వైన్ షాప్ లో నిర్వహిస్తున్న పర్మిట్ రూమ్ లో రాత్రి పూట కనిపించిన ఈ దృశ్యం మందు బాబులు ఒకసారి చూడాల్సిందే.. ఆ పక్కనో.. ఈ పక్కనో కాదు.. చివరకు బెంచీ మీద కూడా కాదు.. ఏకంగా మందులో కలుపుకునే వాటర్ బాటిల్ పైనే ఎంచక్కా.. మూత్ర విసర్జన చేయడం ముక్కున వేలేసుకునేలా ఉంది.. మందు



బాబులు కేవలం మత్తు పైనే దృష్టి పెట్టడమే కాదు.. ఇలాంటి విషయాలపై ఓ కన్నేసి ఉంచాలని.. ఈ దృశ్యం ఒక హెచ్చరికలా భావించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పర్మిట్ రూంలో సౌకర్యాలపై ఇంత నిర్లక్ష్యం చేయడంపై అధికారులు దృష్టి సారించాలని, నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మందుబాబులు కోరుతున్నారు.

## నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ కపట ప్రేమ మొసలి

# కన్నీరుతో తెలంగాణను మోసం చేయలేరు : శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా మండిపడ్డారు. పదేళ్ల పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన వారే



ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తుండటం తెలంగాణ సమాజానికి హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.అశోక్‌నగర్ సెంట్రల్ లైబ్రరీ సాక్షిగా నిరుద్యోగులను వంచించిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని గుర్తు చేశారు. నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి లక్షలాది యువత భవిష్యత్తును రోడ్డుపాలు చేశారని ఆరోపించారు. టీజీపీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలతో లక్షలాది మంది నిరుద్యోగుల ఆశలు చిద్రమయ్యాయని పేర్కొన్నారు.గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేక రెండు సార్లు రద్దు చేయాల్సి వచ్చిందని, దాంతో లక్షలాది మంది యువత తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని తెలిపారు. అప్పట్లో ఒక్క మాట కూడా మాట్లాడని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ భర్తీని పవిత్ర కార్యంగా భావించి అత్యంత పారదర్శకంగా చేపట్టిందని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, అందులో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారేనని వెల్లడించారు.గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చామని, త్వరలో గ్రూప్-3 ఆర్డర్లను కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ విషయంలో తమ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తోందని చెప్పారు.శాసనమండలిలో తాను చేసిన వ్యాఖ్యలను కొందరు కావాలనే వక్రీకరిస్తున్నారని, రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ భవిష్యత్తు యువతేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ వారి వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోవద్దని, మీ భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా అని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.




# ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన. ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం::సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయించాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ పిలుపుమేరకు ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అన్ని సంఘాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరమణ సమయంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. 2012కు ముందు నియమించబడిన ఉపాధ్యాయులందరికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలానే విద్యారంగా చట్టాలను సవరించి సిపిఎస్ ను రద్దు చేయాలని కోరారు. మారుతున్న సమాజానికి టెక్నాలజీ అనుకూలంగా సిలబస్ రూపొందించి అమలు చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు ఫిబ్రవరి 5వ తారీఖున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు కూడా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం సోమశేఖర్ పోలం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు మరియు ముగ్గుల పోటీలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:09 నల్గొండ జిల్లా నల్గొండ పట్టణం లో సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు మరియు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాలకరస్పాండెంట్ గుండెబోయిన రవికుమార్ అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్ ప్రిన్సిపల్ డి యాదగిరి మరియు కళాశాల సిబ్బంది మోహన జుబేర్ యాదగిరి శేఖర్ మల్లేష్ ఖాన్ భవాని ప్రసాద్ రమణ రమ్య సుకన్య విజయలక్ష్మి మమత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని/రిపోర్టర్ నూక రాందాసు గంజాయి రహిత సమాజం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, తదితర అంశాల పై అవగాహనా, ప్రజలలో, యువత, విద్యార్థులలో చైతన్యం, నేరా నియంత్రణ ముందస్తూ చర్యల్లో భాగంగా రామగుండం ఎస్టి కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ, గోదావరిఖని ఏసీపీ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధానంగా గంజాయి సాగు, వినియోగం, రవాణాకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు గంజాయి, డ్రగ్స్ వల్ల వ్యక్తిగతంగా తమకు, సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని, వాటిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని డీసీపీ సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ ఈ సందర్భంగా కోరారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ప్రజలకు పలు ముఖ్య సూచనలు, ఆదేశాలు, హెచ్చరికలను డీసీపీ జారీ చేశారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించేటప్పుడు ఇతరుల హక్కులను ముప్పు లేకుండా గౌరవించాల్సిన అవసరాన్ని డీసీపీ ప్రత్యేకంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి కదలికలపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి భద్రత, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ కీలకమని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం10
జనవరి 2026

## ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.



**ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/రిపోర్టర్ నూక రాందాసు** రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ఈరోజు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఐ మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు

## మద్యం షాపులో విలేకరుల హల్చల్...

### రిపోర్టర్లు అరెస్టు రిమాండ్...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** తరిగొప్పుల మండల కేంద్రంలో సత్య వైన్స్ దగ్గర మద్యం కొనుగోలు చేసి, అందులో నీళ్లు కలిపి మరల వైన్స్ వద్దకు వచ్చి బాటిల్ వాపస్ తీసుకోమని వారిని బెదిరించి బాటిల్ తీసుకువెళ్లిన నలుగురు వ్యక్తుల పైన వైన్స్ యజమాని ఫిర్యాదు మేరకు తరిగొప్పుల పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీదేవి కేసు నమోదు చేసి వారిని రిమైండ్ కు తరలించారు. ఎస్సై శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి పాల వ్యాపారం, ఇద్దరు రిపోర్టర్లు, ఒకరు తరిగొప్పుల ఉప సర్పంచ్ కాగా గతంలో కూడా విలేకరులు వైన్స్ యజమాని బెదిరించడం, తిట్టడం జరిగిందని ప్రెస్ పేరుతో దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వైన్స్ యజమాని ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి బెదిరింపు లు ఎవరు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పశుసంపదతోనే వ్యవసాయాభివృద్ధి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** పశుసంపద సమృద్ధిగా ఉంటేనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని వాటికి డాక్టర్ ఎం నాగ ప్రసాద్





అన్నారు.బచ్చన్నపేట మండలంలోని, లక్ష్మాపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఇట్టి శిబిరాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి మరియు విజయ పాల కేంద్రం చైర్మన్ సోమిరెడ్డి ప్రారంభించడం జరిగినది. ఇట్టి శిబిరానికి 55 పశువుల దాకా వాటికి డాక్టర్ ఎం నాగ ప్రసాద్ మరియు డాక్టర్ రామకృష్ణ ఇట్టి పశువులకు జబ్బు కోసం వ్యాధుల నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది. ఈ శిబిరం ఉద్దేశించి డాక్టర్ నాగప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని మరియు లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సాటర్డే సెమను అందుబాటులో ఉన్నదని వీటిని వినియోగించుకోవడం ద్వారా 90 శాతం ఆడ దూడలు పుడతాయని పాడి రైతులు ఇట్టి సీమను ఉపయోగించుకోవాలని అదేవిధంగా పాడి పశువులకు విధిగా మినరల్ మిక్సర్ పచ్చగడ్డి విధిగా వాడాలని రైతులకు సూచించారు. ఇట్టి శిబిరానికి పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ ఏ జయపాల్ రెడ్డి, జేవివో ఎండి నదురుద్దీన్, ఎల్ ఎస్ ఏ ఎం శ్రీధర్,గోపాల మిత్రులుఈ రాజు, వై ఆంజనేయులు, మరియు పాడి రైతులు ఈ రాజేష్ ఖన్నా, బి నాగేష్, ఎస్ కొమురయ్య, శివరాత్రి సిద్దులు ,పిడుగు సిద్దులు, మొదలగు రైతులు పాల్గొని ఈ శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.

## ఎలకల మందు తాగిఆత్మహత్యాయత్నం



**ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం లోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన 26 సంవత్సరాల వివాహితురాలు ఆర్.సుజాత మానసికంగా సమస్యలతో సతమతమవుతూ ఎలకల మందు తాగిఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ప్రయత్నించడంతో వెంటనే 108 కి కాల్ చేసి చెప్పడంతో స్థానిక నేరేడుచర్ల మండల పరిధిలోని స్థానిక 108 సిబ్బంది బి.నాగరాజు, పైలట్ రషీద్ లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సుజాతకు తగిన చికిత్స అందిస్తూ సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్ ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం ఏరియా ఆస్పత్రి వైద్యులు వెంటనే తగిన ట్రీట్మెంట్ అందించడం జరిగిందని అందువల్ల దీనితో ప్రాణాపాయం తప్పిందని 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** కోన్నే గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు కోన్నే గ్రామంలో శత చండీయాగ మహోత్స కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిఆశీస్సులుతీసుకొనిగ్రామస్తులందరూసుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పూజారి హనుమంతరావు సిద్దు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల లక్ష్మణ్ గౌడ్, వార్డ్ నెంబర్ కుందారపు సునీత, గోపాల్ ,కందుకూరి లక్ష్మీ, ఎల్లయ్య, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడ నిలిచిపోయిన బోర్ బండ్లు...

### బోర్ బండ్లు నడపలేకపోతున్నాం..

### రైతులు సహకరించాలి...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మండలంలో బోర్వెల్ ముడి సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో బోర్వెల్ యాజమాన్యం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. పెరిగిన ధరలతో గిట్టుబాటు కాక నష్టాల్లో మునిగిపోయిన బోర్వెల్ యజమానులు గత రెండు రోజులుగా బోర్వెల్ వాహనాలను నిలిపివేశారు.ఈ సందర్భంగా బోర్వెల్ యాజమాన్య సంఘం యాజమాన్యం మాట్లాడుతూ,గతంలో ఉన్న ముడి సరుకుల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడంతో బోర్వెల్ బండిని నడపడం కూడా భారంగా మారిందన్నారు. బోర్వెల్ బండికి సంబంధించిన ఆయిల్, హైమర్, డ్రైవర్ కూలీలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో పాత ధరలతో పని చేయడం అసాధ్యమని, రైతులు వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని కోరారు. ప్రస్తుతం బోర్ యజమాన్యం వారు నిర్ణయించిన ధరలకు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పస్తం జలంధర్, పర్వతం ఐలయ్య, పస్తంసిద్దులు, పత్తి గంగారం, పర్వతం మధు, పత్తి కళ్యాణ్,సిరుపాటి అరుణ్, సిరిపాటి రామదాసు, సిరిపాటి స్వామి, చింతల కర్ణాకర్, పత్తి ఎల్ల స్వామి సిరిపాటి సాయిరాం, పస్తంమల్లేశం ,రమేష్, పస్తం శ్రీకాంత్,పస్తం యాకయ్య,క్రాంతి, పర్వతం భాస్కర్, తూర్పుటి జానీ,మోతే రవి, కత్తి జంపన్న,మోతే రాజ్కుమార్,పస్తం నవీన్, తూర్పుటి జానీ తదితరులు పాల్గొన్నారు